www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -210 శనివారం12 అక్టోబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,70306545

తెలంగాణకు నిధుల కేటాయింపులో కేంద్రం అన్యాయం

మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శ

హైదరాబాద్:ప్రజావినికిడి:

గోదావరి పుష్కరాల కోసం ఆంధ్రప్రదేశ్‌కు రూ.100 కోట్లు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు గుండు సున్నా మిగిల్చిందని, ప్రతి సందర్భంలోనూ కేంద్ర ప్రభుత్వం నిధుల కేటాయింపులో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేస్తోందని భారాస సీనియర్ నేత, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు ఒక ప్రకటనలో విమర్శించారు."తెలంగాణ నుంచి 8 మంది భాజపా ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులున్నా... రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా సాధించలేకపోయారు. తెలంగాణకు హక్కుగా రావాల్సిన నిధుల కోసం పోరాటం చేయడంలో భాజపా, కాంగ్రెస్ పార్టీలు పూర్తిగా విఫలమయ్యాయి. లోక్‌సభలో భారాస ఉండి ఉంటే, తెలంగాణకు అన్యాయం జరిగేది కాదు. రాష్ట్ర హక్కుగా రావాల్సిన నిధులను కచ్చితంగా ఇవ్వాలి" అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

కేసీఆర్ కట్టింది గడీలు..

మేం కట్టేది బడులు

- కులాలవారీగా గురుకులాలు స్థాపించి పట్టించుకోలేదు
- బిఆర్ఎస్ 5వేల ప్రభుత్వ స్కూళ్లను మూసివేసింది
- 21వేల మంది టీచర్లకు ప్రమోషన్లు ఇచ్చి విశ్వాసం కల్పించాం
- ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే మా లక్ష్యం
- కొందుర్గు సభలో సిఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు
- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన
- రాష్ట్రవ్యాప్తంగా 28చోట్ల మంత్రులు, ప్రజాప్రతినిధుల భూమిపూజ

కొందుర్గు గురుకుల స్కూల్ శంకుస్థాపనలో సిఎం రేవంత్ రెడ్డి

2 లో

60 రోజుల్లో సమగ్ర కులగణన

సమగ్ర కులగణనపై తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేయనన్నట్లు జీవోలో పేర్కొన్న ప్రభుత్వం

సర్వే బాధ్యతను ప్రణాళిక శాఖకు అప్పగిస్తూ సీఎస్ ఉత్తర్వులు

హైదరాబాద్:ప్రజావినికిడి,::రాష్ట్ర వ్యాప్తం గా ఇంటింటికి తిరిగి సమగ్ర కుటుంబ సర్వే చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సర్వే చేపట్టే బాధ్యతను ప్రణాళిక శాఖకు అప్పగిస్తూ శుక్రవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. బిసి, ఎస్సీ, ఎ స్టీ, ఇతర బలహీన వర్గాల కుటుంబాల సామాజిక, ఆర్థిక, విద్య అంశాలపై సర్వే చేపట్టాలని ఆ ఉత్తర్వుల్లో సూచించారు. ఉద్యోగ, రాజకీ య, కుల అంశాలపై ప్రధానంగా ఈ సర్వే చేయనున్నట్లు సీఎస్ వెల్లడించారు. 60 రోజుల్లో సర్వే పూర్తి చేయాలని జీవోలో పేర్కొన్నారు. ప్రణాళిక శాఖను ఈ సర్వే చేసేందుకు నోడల్ డి పార్టుమెంట్‌గా ప్రభుత్వం పేర్కొంది.సిఎం రేవంత్‌రెడ్డిని బిసి సంక్షేమ సంఘం జాతీయ అ ధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో బిసి ప్రతినిధుల బృందం కలిసిన 24 గంటల్లో నే సమగ్ర కులగణన చేపట్టాలని ప్రభుత్వం జి వో 18 జారీ చేయడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మిగతాది 2లో...

రూ.లక్షన్నర కోట్లు ఎలా తెస్తారు?

మూసీ ప్రక్షాళనపై డీపీఆర్ ఏదీ?

అన్ని అనుమతులిచ్చి...

ఇప్పుడు పేదల ఇళ్లను కూలుస్తారా?

రాష్ట్ర ప్రభుత్వంపై కేంద్ర మంత్రి, భాజపా అధ్యక్షుడు కిషన్‌రెడ్డి మండిపాటు

2లో.

టాటా వారసుడిగా నోయల్ టాటా

టాటా ట్రస్ట్ చైర్మన్‌గా నియామకం

2లో.

చెడుపై మంచి సాధించిన విజయునికి సంకేతం
తెలంగాణ సంసృతి, సాంప్రదాయాలకు ప్రతిరూపంగా
నిలిచే దసర పండుగను ప్రజలంతా ఆనందోత్సవాలతొ
జరుపుకొవాలను కొరుకుంటూ...
.....రాష్ట ప్రజలందరికి.....
విజయదశమి శుభాకాంక్షలు
మల్చలం లింగమయ్య
శంషాబాద్ మండల్ కాంగ్రేస్ పార్టి కార్యదర్శి

ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్‌ను నియమించిన తెలంగాణ ప్రభుత్వం

హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ షమీమ్ అక్తర్‌ను నియమించిన ప్రభుత్వం

60 రోజుల్లో నివేదికను సమర్పించాలని ఆదేశం

ఎస్సీ వెనుకబాటుతనాన్ని ఉపకులాల వారీగా అధ్యయనం చేయనున్న కమిషన్

హైదరాబాద్:ప్రజావినికిడి,:

ఎస్సీ వర్గీకరణపై తెలంగాణ ప్రభుత్వం ఏకసభ్య కమిషన్‌ను నియమించింది. హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్‌ను నియమించింది. 60 రోజుల్లో ఎస్సీ వర్గీకరణపై నివేదికను సమర్పించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఎస్సీల వెనుకబాటుతనాన్ని ఉపకులాల వారీగా ఈ ఏకసభ్య కమిషన్ అధ్యయనం చేయనుంది.సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణ కోసం తెలంగాణ ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. పలు పర్యాయాలు సమావేశమైన ఈ కమిటీ... ఎస్సీ రిజర్వ్‌డ్ కులాల వర్గీకరణపై అధ్యయనం చేసేందుకు ఏకసభ్య జ్యుడిషియల్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసింది. ఈ క్రమంలో ప్రభుత్వం షమీమ్ అక్తర్‌ను నియమించింది.

కేసీఆర్ కట్టింది గడీలు.. మేం కట్టేది బడులు





రంగారెడ్డి,అక్టోబర్ 11 ప్రజావినికిడి,:
తెలంగాణలో ఉన్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. వైద్య సదుపాయాలను మెరుగుపరిచి ఆరోగ్య తెలంగాణను ఆవిష్కరిస్తామన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వం లక్షల కోట్లు అప్పు చేయడమే గాకుండా విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని అన్నారు. దాదాపు ఐదువేల పాఠశాలలను మూసేసిందని అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని కొందుర్గులో యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణానికి సీఎం రేంవత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఒక్కో స్కూల్ భవనాన్ని రూ.150 కోట్లతో 25 ఎకరాల్లో నిర్మిస్తున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా కొందుర్గులో ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. చదువుకున్న విద్యార్థుల కొలువుల గురిచి కేసీఆర్ ఎప్పుడైనా ఆలోచించారా? అని ప్రశ్నించారు. పేదలంతా గొర్రెలు, బర్రెలు, చేపలు పెంచుకుంటూ బతకాలని కేసీఆర్ భావించారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అందరి పార్టీ, ఇది పేదల ప్రభుత్వం. లోక్‌సభ ఎన్నికల్లో భారాసకు సున్నా సీట్లు వచ్చినా.. వారి ఆలోచనా విధానం మారలేదు. కేసీఆర్ గురుకుల పాఠశాలలకు ఎక్కడా సరైన భవనాలు నిర్మించలేదు. పేద విద్యార్థులు, చదువుకునే బడులు, హాస్టళ్లు, గురుకుల పాఠశాలలను పట్టించుకోలేదు. భారాసకు మాత్రం 33 జిల్లాల్లో పార్టీ కార్యాలయాలు నిర్మించుకున్నారు. చదువుకునే విద్యార్థులను కూడా కేసీఆర్ కులాల వారీగా విభజించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అంటూ వేర్వేరుగా గురుకులాలు పెట్టారు. గత ప్రభుత్వం 5వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేసింది. దీంతో గ్రామీణ ప్రాంత విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారు. కొన్నేళ్లుగా బదిలీలు, పదోన్నతులు లేకపోవడంతో టీచర్లలో అసహనం ఏర్పడింది. ఈ ప్రభుత్వం 21వేల మంది టీచర్లకు పదోన్నతులు ఇచ్చి ఒక నమ్మకం కలిగించిందని సీఎం వివరించారు. ఇదిలావుంటే ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణాన్ని ఆర్ఎస్ ప్రవీణ్ ఎందుకు తప్పుపడుతున్నారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. బీఆర్ఎస్‌లో చేరగానే ఆర్ఎస్ ప్రవీణ్ ఆలోచన విధానం మారిందని రేవంత్ అన్నారు. ఎస్సీ, ఎస్టీలు ఇంకా బానిసలుగానే బతకాలని భావిస్తున్నారా అని సీఎం నిలదీశారు. పదేండ్లలో బర్రెలు, గొర్రెలు ఇచ్చాడే తప్ప మంచి చదువు ఇచ్చారా అని సీఎం ప్రశ్నించారు. విద్యా వ్యవస్థలో మార్పులపై ఎంతో ఆలోచించామని, నిపుణులు, మేధావులతో ఎంతో చర్చించానని సీఎం చెప్పారు. మేధావులతో చర్చించాకే ఈ స్కూళ్ల నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందిస్తామని, విద్యా ప్రమాణాలు పెంచడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వం 5 వేల ప్రభుత్వ స్కూళ్లను మూసివేసిందని, పేదలను విద్యకు దూరం చేయాలని బీఆర్ఎస్ కుట్ర పన్నిందని సీఎం ఆరోపించారు. ఎలాంటి వివాదం లేకుండా టీచర్ల బదిలీలు చేపట్టామని, అర్హులైన టీచర్లందరికీ ప్రమోషన్లు, బదిలీలు చేశామని డీఎస్సీ నియామకాలను గుర్తు చేశారు. విద్యార్థుల భవిష్యత్ కోసమే యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్‌ను తీసుకొచ్చినట్లు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. బుర్రా వెంకటేశం లాంటి వ్యక్తులు రెసిడెన్షియల్ స్కూళ్లలోనే చదివారని గుర్తుచేశారు. రూ.22 లక్షల కోట్లు ఖర్చు చేసిన కేసీఆర్ పాఠశాలలను బాగు చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. పదేండ్లలో కేసీఆర్ రూ.7 లక్షల కోట్లు అప్పు చేశారని, రెసిడెన్షియల్ స్కూళ్లలో మౌలిక వసతులు కల్పించాలనే కనీస ఆలోచన చేయలేదని కేసీఆర్ పాలనపై సీఎం రేవంత్ మండిపడ్డారు. రేవంత్ సర్కార్ 28 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. స్థానిక ఎమ్మెల్యే తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

రూ.లక్షన్నర కోట్లు ఎలా తెస్తారు?

%మూసీ ప్రక్షాళనపై డీపీఆర్ ఏదీ? అన్ని అనుమతులిచ్చి... ఇప్పుడు పేదల ఇళ్లను కూలుస్తారా?

రాష్ట్ర ప్రభుత్వంపై కేంద్ర మంత్రి, భాజపా అధ్యక్షుడు కిషన్‌రెడ్డి మండిపాటు

హైదరాబాద్ అక్టోబర్ 11ప్రజావినికిడి:
"మూసీ సుందరీకరణకు రూ.లక్షన్నర కోట్లను ఎక్కడి నుంచి సమీకరించుకుంటారనే దానిపై రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టత లేదు. డీపీఆర్ కూడా లేకుండానే ముందుకెళ్తుండటం విడ్డూరంగా ఉంది. ఈ ప్రభుత్వం పేదల ఇళ్లను కూలగొట్టడమే లక్ష్యంగా పెట్టుకుంది. బాధితులందరికీ మేం అండగా ఉంటాం" అని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి స్పష్టంచేశారు. శుక్రవారం భాజపా రాష్ట్ర కార్యాలయంలో విలేకరులతో ఆయన ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ... "మూసీ పరీవాహక ప్రాంతంలో ఇళ్లు నిర్మించుకుని, 40 ఏళ్లుగా నివాసముంటున్న పేదలను అక్కడి నుంచి పంపించి వేయాలనుకోవడం ఎంతమాత్రం సరికాదు. ఈ నిర్మాణానికి గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలే అనుమతిచ్చాయని గుర్తుంచుకోవాలి. ఇళ్లకు కరెంటు, తాగునీరు, డ్రైనేజీ సౌకర్యాలు కల్పించి... ఇప్పుడు కూల్చేస్తామంటే ఎలా? గండిపేట నుంచి చౌటుప్పల్ దాకా మురుగంతా మూసీలోనే కలుస్తున్న విషయాన్ని విస్మరించి... నగరంలోనే మూసీ సుందరీకరణ అనడం ఆశ్చర్యంగా ఉంది. నదికి రిటైనింగ్ వాల్‌ను నిర్మించి సుందరీకరించేందుకు ఉన్న అవకాశాలను ప్రభుత్వం పరిశీలించడంలేదు. గత భారాస ప్రభుత్వం రూ.3,800 కోట్లతో మూసీ ప్రక్షాళనంటూ హడావుడి చేసి, చివరకు రూ.30 కోట్లు కూడా ఖర్చు చేయలేదు. వారి హయాంలోనూ ఇళ్లకు రెడ్ మార్క్‌లు వేశారు. మూసీ పరీవాహకంలోని పేదలు బలహీనులుకాదనే విషయాన్ని ప్రభుత్వం గుర్తుంచుకోవాలి. వారికి అండగా ఉండటమే భాజపా పాలసీ. పేదలను ఒప్పించి ఖాళీ చేయించడానికి సీఎం రేవంత్‌రెడ్డి వస్తే మేం కూడా వెళ్లి పేదల తరఫున మాట్లాడతాం. హైడ్రా కొత్తదేమి కాదు. అక్రమ నిర్మాణాల కూల్చివేతలను గతంలో జీహెచ్ఎంసీ చేస్తుండేది. మూసీలో నిర్మించిన ఎంజీబీఎస్, మెట్రో స్టేషన్, ఇతర నిర్మాణాలను కూల్చేస్తారా?" అని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని లూటీ చేసిన భారాసతో రాజీపడే ప్రసక్తే ఉండదని స్పష్టంచేశారు.

కశ్మీర్‌లో శాంతి... అభివృద్ధి

"భాజపా పాలనలో దేశం జాతీయంగా, అంతర్జాతీయంగా బలోపేతం అవుతోంది. ఆర్టికల్ 370పై పునరాలోచన ఉండబోదు. జమ్మూ కశ్మీర్‌లో శాంతిభద్రతల మెరుగయ్యాయి. పంచాయతీ, బ్లాక్ సమితి ఎన్నికలు నిర్వహించడంతో స్థానిక పాలనకు, అభివృద్ధికి మార్గం సుగమమైంది. అక్కడ స్వేచ్ఛాయుత వాతావరణంలో శాసనసభ ఎన్నికలు జరిగాయి. భాజపా గతం కంటే ఎక్కువ స్థానాలు సాధించింది" అని కిషన్‌రెడ్డి వివరించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధులు ప్రకాశ్‌రెడ్డి, ఎన్.వి.సుభాష్ ఉన్నారు.

మూసీ ప్రక్షాళనపై భాజపా, భారాస వైఖరేంటో చెప్పాలి

-హైదరాబాద్ బాగుండటం మీకు ఇష్టం లేదా? రెండో విడత కార్పొరేషన్ పదవులు దీపావళికి భర్తీ

విలేకరులతో ఇష్టాగోష్ఠిలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్



హైదరాబాద్, ,అక్టోబర్ 11ప్రజావినికిడి:
మూసీ ప్రక్షాళనపై తమ వైఖరేంటో స్పష్టం చేయాలని భాజపా, భారాసలను పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ డిమాండ్ చేశారు. భవిష్యత్తులో హైదరాబాద్ బాగుండటం మీకు ఇష్టం లేదా? అని నిలదీశారు. పేదలకు ఇబ్బంది కలగకుండా మూసీ ప్రక్షాళన చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.ఆయన శుక్రవారం గాంధీభవన్‌లో విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. '2016లోనే అప్పటి సీఎం కేసీఆర్ మూసీ ప్రక్షాళన గురించి మాట్లాడారు. ఇప్పుడెందుకు భారాస నాయకులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు? నిర్వాసితులను అన్ని రకాలుగా ఆదుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి భరోసా ఇచ్చారు.50 శాతానికి పైగా బాధితులు మూసీ ప్రక్షాళనకు అంగీకరించారు. ప్రస్తుతం ప్రభుత్వం దృష్టంతా మూసీ ప్రక్షాళనపైనే ఉంది. సుందరీకరణకు చాలా సమయం పడుతుంది. పేదలకు అన్యాయం జరిగితే ఉద్యమిస్తామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అంటున్నారు. పదేళ్ల పాలనలో కార్పొరేట్ల కొమ్ము కాస్తూ ధరల నియంత్రణలో విఫలమై.. పేదల పొట్టగొడుతున్న భాజపాకు వారి గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు. భాజపా, భారాస కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎదుర్కోవడానికి లోపాయికారీ ఒప్పందంతో ముందుకెళ్తున్నాయి. లిక్కర్ స్కాంలో ఎమ్మెల్సీ కవితకు బెయిల్ రావడం కూడా అందులో భాగమే.

భారాస మా ప్రభుత్వం మీద అసత్య ప్రచారం చేయడానికి సోషల్ మీడియాను వాడుకుంటోంది. ముఖ్యంగా మహిళా మంత్రులు సీతక్క, కొండా సురేఖలను టార్గెట్ చేస్తోంది. తెలంగాణలో సైబర్ క్రైం ఉండటంతో భారాస దుబాయ్ నుంచి ఈ సోషల్ మీడియా అకౌంట్లను నడిపిస్తోంది. కేటీఆర్ వైఖరి వల్ల మంత్రి సురేఖ పలు వ్యాఖ్యలు చేశారు.

ఈ కారణంగా ఆమెను మంత్రివర్గం నుంచి తప్పిస్తారని జరుగుతున్న ప్రచారంలో నిజం లేదు. రెండో విడత కార్పొరేషన్ పదవులు దీపావళికి భర్తీ చేస్తాం. నెల రోజుల్లో పీసీసీ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తాం. భారాస నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారికి ఎలాంటి హామీలు ఇవ్వలేదు.

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బీసీల పక్షాన మాట్లాడితే పార్టీ లైన్ తప్పారనడానికి లేదు. సమీకృత గురుకుల భవనాల నిర్మాణానికి పెద్దఎత్తున శంకుస్థాపనలు చేయడం అద్భుతమైన కార్యక్రమం. నాంపల్లి ఇన్‌ఛార్జి ఫిరోజ్‌ఖాన్‌పై దాడి చేసిన ఎంఐఎం నేతలపై చట్ట ప్రకారం చర్యలుంటాయి' అని మహేశ్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు.

టాటా వారసుడిగా నోయల్ టాటా

ముంబై,అక్టోబర్ 11ప్రజావినికిడి:
టాటా గ్రూపు గౌరవ చైర్మన్ రతన్ టాటా వారసుడిగా నోయల్ టాటా నియమితులయ్యారు. రతన్ టాటా సవతి తల్లి కుమారుడైన నోయల్ టాటా..టాటా ట్రస్ట్ తదుపరి చైర్మన్‌గా ఎంపికయ్యారు.67 ఏండ్ల వయస్సు కలిగిన నోయల్ టాటా సరైన వ్యక్తి అని టాటా సన్స్ బోర్డు సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నది. ప్రస్తుతం నోయల్..టాటా గ్రూపునకు చెందిన రిటైల్ బిజినెస్‌ను చూసుకుంటున్నారు. ఉప్పు నుంచి సాఫ్ట్‌వేర్ వరకు వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించిన రతన్ టాటా బుధవారం అర్ధరాత్రి మరణించిన విషయం తెలిసిందే.దీంతో టాటా గ్రూపు కొత్త చైర్మన్ ఎవర్ని ఎంపిక చేసేదానిపై శుక్రవారం ముంబైలోని ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశంలో బోర్డు ఏకగ్రీవంగా నోయల్‌ను ఎంపిక చేసింది.

జఆయన నియామకం వెంటనే అమలులోకి రానున్నట్లు పేర్కొంది. ఈ సందర్భంగా నోయల్ టాటా మాట్లాడుతూ..టాటా గ్రూపు వ్యవస్థాపకుల వారసత్వాన్ని కొనసాగించడానికి సిద్ధంగా ఉన్నానని, శతాబ్దం క్రితం ప్రారంభమైన టాటా గ్రూపు అంచలంచెలుగా ఎదుగుతూ లక్షలాది మందికి ఉపాధిని కల్పిస్తున్నదన్నారు. ఇంతటి పెద్ద వ్యాపార సామ్రాజ్యాన్ని కొనసాగించడంతోపాటు దాతృత్వ కార్యక్రమాలకు భంగం వాటిల్లకుండా తగిన చర్యలు తీసుకుంటానని చెప్పారు.

నోయల్ టాటా బయోడేటా

బ్రిటన్‌లోని ససెక్స్ యూనివర్సిటీ నుంచి పట్టా పొందిన నోయల్..ఇన్‌సీడ్ నుంచి ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రాం చేశారు. టాటా గ్రూపుతో ఆయనకు 40 ఏండ్లకు పైగా అనుబంధం ఉన్నది. ఆగస్టు 2010 నుంచి నవంబర్ 2021 వరకు టాటా ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఎండీగా విధులు నిర్వహించారు. ఆయన సారథ్యంలో సంస్థ టర్నోవర్ 500 మిలియన్ డాలర్ల నుంచి 3 బిలియన్ డాలర్లకు చేరుకున్నది. అంతకుముందు ఆయన ట్రెంట్ లిమిటెడ్ ఎండీ, చైర్మన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. 1998లో ఒక్క స్టోర్‌తో ప్రారంభమైన ట్రెంట్ ప్రస్తుతం 700 స్టోర్లకు విస్తరించింది. ఇప్పటికే ఆయన రతన్ టాటా ట్రస్ట్‌తోపాటు అనుబంధ ట్రస్టులు, దొరాబ్జీ టాటా ట్రస్ట్–అనుబంధ ట్రస్టుల్లో డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

---

60 రోజుల్లో సమగ్ర కులగణన

(మొదటి పేజి తరువాయి)

సమగ్ర కులగణను ప్రణాళిక శాఖ ద్వా రా 60 రోజుల్లో చేపట్టాలని జీవోలో స్పష్టంగా పేర్కొంది.ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను తాము స్వాగతిస్తున్నామని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమస్త బీసీ సమాజం తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. ఇక కులగణనపై ఎవరు రాజకీయ కుట్రలు చేయకుండా కులగణను సాఫీగా జరిగేలా సహకరించాలని అఖిల పక్ష రాజకీయ పార్టీలు, రాష్ట్రంలోని ప్రజా సంఘాలు, మేధావులకు ఆయన విజ్ఞప్తి చేశారు తెలంగాణ రాష్ట్రంలో జరిగే కులగణనను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమగ్ర కులగణనకు జీవో విడుదల చేయడం బీసీలకు దసరా కానుకగా బావిస్తున్నామని జాజుల ఆనందం వ్యక్తం చేశారు.

ఎస్సీ వర్గీకరణ వన్ మేన్ కమిషన్ చైర్మన్‌గా జస్టిస్ షమిమ్ అక్తర్

తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ వన్ మేన్ కమిషన్ చైర్మన్‌గా జస్టిస్ షమిమ్ అక్తర్‌ను ప్రభుత్వం నియమించింది. 2023 లో తెలంగాణ హైకోర్టు జడ్జిగా శమిమ్ అక్తర్ రిటైరయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
శనివారం12 అక్టోబర్ 2024

సద్దుల బతుకమ్మ పూజా కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్..

శ్రీ శ్రీ శ్రీ ఉమామహేశ్వర ఆలయం
శివగంగ కాలని సంక్షేమ సంఘభవనము

ప్రజావినికిడి,(కొత్తపేట): దుర్గా దేవి నవరాత్రులు సందర్భంగా శుక్రవారం రోజు కొత్తపేట డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ అలాగే దుర్గా మాత పూజ కార్యక్రమలో పాల్గొన్న కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ అనంతరం కాలనీ ప్రజలందరికీ బతుకమ్మ మరియు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

విమలక్కకు చీర బహూకరించిన ఉప్పల శ్రీనివాస్ దంపతులు..

ప్రజావినికిడి,(నాగోల్): బతుకమ్మ దసరా పండ నివాసానికి వచ్చిన ఆడపడుచు విమలక్కన బహూకరించి శుభాకాంక్షలు తెలియజేసిన టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ అలాగే రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త తెలంగాణ ఉద్యమంలో ఆడి పాడిఅణగారిన ప్రజల పక్షం నిలబడుతూ,నిత్యం విమలక్క బడుగుజీవుల బతుకుల్లో వెలుగులు నింపాలనిమీరు కలిసి ఉద్యమిస్తున్న తీరు అభినందనీయం అని ఆయన అన్నారు.

దేవి శరన్నవరాత్రి సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఏర్పుల గాలయ్య...

ప్రజావినికిడి,(ఆర్కే పురం): దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని కొత్తపేట శ్రీనివాస్ కాలనీ యూత్ దుర్గామాత అమ్మవారి మండపం వద్ద దుర్గా దేవి అమ్మవారికి తొమ్మిది రోజులపాటు అంగరంగ వైభవంగా అన్ని వర్గాల ప్రజలు అమ్మవారికి పూజలు చేయడం మన హిందూ భక్తి భావనకు నిదర్శనమని, అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. కాలనీలోని ఈ కార్యక్రమంలో ఏర్పుల గాలయ్య,అంబాల మల్లేష్ గౌడ్, శ్రీనివాసాచారి,సంపత్ గౌడ్,సుబ్బయ్య,బిమ,హరి శంకర్ గౌడ్, భీమయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు..

పద్మాలయ అంబేద్కర్ నగర్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు...

పాల్గొన్న ఎమ్మెల్యే దానం నాగేందర్, మామిడి నర్సింగ్ రావు


స్వాగతం
సుస్వాగతం
పద్మాలయ అంబేద్కర్ కాలనీ బతుకమ్మ వేడుకలకు విచ్చేస్తున్న ఆడపడుచులందరికి
స్వాగతం.. సుస్వాగతం..

ఫిల్మ్ నగర్,,అక్టోబర్ 11ప్రజావినికిడి: జూబ్లీహిల్స్ డివిజన్ లోని పద్మాలయ అంబేద్కర్ నగర్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన బతుకమ్మ వేడుకలలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, ఫిలింనగర్ 18 సంక్షేమ సంఘం అధ్యక్షులు మామిడి నర్సింగ్ రావు లు పాల్గొన్నారు. అనంతరం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే దానం నాగేందర్ పాల్గొని బతుకమ్మ వేడుకలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పద్మాలయ అంబేద్కర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

సనాతన ధర్మానికి, రాజ్యాంగానికి ఉన్న భేదమును ప్రశ్నిస్తున్న పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ..

PEOPLE PROTECTI

ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
"కూటికోసం కోటి "విద్యలు" జ్ఞానానికి అవధులు లేవు..భావవాదము- భౌతిక వాదము.
ధర్మం- అధర్మం. సత్యం- అసత్యం.నిజం- వాస్తవం. చట్టం- న్యాయం. మానవ ధర్మము- మృగధర్మము.
మన అంతర ప్రపంచము..మన బాహ్య ప్రపంచము.

మానవత్వం,మానవ విలువలు,మానవ సంబంధాలు.. రాక్షసత్వం,రాక్షస విలువలు,రాక్షస సంబంధాలు.ఆత్మీయతల సంబంధాలు..ఆర్థిక సంబంధాలు.ఆరోగ్యము-అనారోగ్యము.మానసిక సుఖము శారీరక సుఖము..ఇలా చెప్పుకుంటూ పోతేఎన్నో ఉన్నాయి. ఇలా ఉన్నఅన్నియును, ఒకదానికొకటి ముడివడి ఉంటాయనే విషయాన్ని, మనమందరం తెలుసుకోవాలి. ఎందుకంటేమనము మనుష్యులం,కావున మనము ఆత్మీయతలతో జీవిస్తూ,మృగ ధర్మానికి,మానవ ధర్మానికి ఉన్న భేదమును తెలుసుకొనిసమాజంలోని ప్రజలందరూ, ఒక కుటుంబంగా జీవించాలని పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ చెప్తున్నది.అయితే ప్రతి ఒక్కరూ ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎదగాలి.ఇలా ఎదిగే క్రమంలో ధైర్యము, అంకితభావం,జ్ఞానం, న్యాయం,ప్రేమ,ధర్మం, కరుణ లాంటివి ఉండాలే,కానీ అనరాయం అవాంకారవుు, వ్యసనాలు,వాంఛలు, కోపం,కోరికలు లాంటివి మోతాదుకు మించి ఉండకుండా చూసుకున్నప్పుడే సమాజం దృఢంగా, నిచ్చలంగా,స్థిరంగా ఉండును.అప్పుడే మనము అభివృద్ధిని సాధించగలము మరియు కుల రహిత సమాజ నిర్మాణమును నిర్మించుకోగలము. కావున మనచే,మన కోసము,మనము నిర్మించుకున్నవి,మన మధ్య విద్వేషాలను, పగ- ప్రతీకారాలను రగిలించకూడదు మరియు మనకు అడ్డుగోడలుకాకూడదు కావున అధికారులు, పాలకులు,మేధావులు, నాయకులు,రాజకీయ నాయకులు, వ్యాపారస్తులు,కాయకష్టం చేసుకునేవారు,ఇలా ఉన్న వారందరూ ఆలోచించాలని, పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధ్యక్షుడు సదానంద రెడ్డి,ప్రజల తరపున మీడియా ముఖంగా చెప్తున్నారు.

దాండియాలో పాల్గొన్న వీ.హనుమంతరావు



ప్రజావినికిడి,(అంబర్ పేట్): హైదరాబాద్ అంబర్ పేట్ దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో దసరా సమ్మేళనం సందర్భంగా అంబర్ పేట్ మున్సిపల్ గ్రౌండ్లో దాండియా కార్యక్రమాన్ని చిన్నారులు, మహిళలు డిజే పాటలతో అంగ రంగ వైభవంగా నృత్యాలు చేస్తూ ఆటలాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతితులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు వి.హనుమంత్ రావ్, బాగ్ అంబర్ పెట్ కార్పొరేటర్ పద్మ వెంకట్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ డిపి పద్మా రెడ్డి తదితరులు హాజరై తిలకించారు. ఈ సందర్భంగా ముందుగా బతుకమ్మలో గెలుపొందిన మహిళలకు బహుమతులను ప్రదానం చేశారు. మహిళలతో కలిసి వీ.హనుమంత్ రావ్ దాండియా ఆడారు. అనంతరం దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంబర్పేట దేవస్థాన సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను కలిసిన ఉప్పు సత్యనారాయణ.... కె ఎస్ ఆనంద్ రావు..

హైదరాబాద్) అక్టోబర్ 11, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను ఉప్పు సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పలు విషయాలను చర్చించారు. అనంతరం ఉప్పు సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజల యోగ క్షేమాలను కోరే గడ్డం ప్రసాద్ స్పీకర్ గా ఉండటం తెలంగాణ ప్రజల అదృష్టమన్నారు.వచ్చే అసెంబ్లీలో ఉపాధ్యాయ, ఉద్యోగులకు చిరకాలంగా పెండింగ్ లో ఉన్న డీఏ,పిఆర్సి ని ప్రవేశపెట్టిన విధంగా ప్రభుత్వానికి సూచించాలని విజ్ఞప్తి చేశారు.

రాజ్యసభ సభ్యులు డాక్టర్ అభిషేక్ మను సింఘ్వీకి ఘన సత్కారం...

హాజరైన ఆల్ ఇండియా వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి కైలాష్ రామ్ ...

మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు...

FELICITATIONS TO
Dr ABHISHEK MANU SINGHVI
MEMBER OF PARLIAME
Smt ANIT
Hotel Taj Kri

ప్రజావినికిడి (హైదరాబాద్): అక్టోబర్ 11: హాజరైన ఇటీవల రాజ్యసభ సభ్యులుగా నియమితులైన డాక్టర్ అభిషేక్ మను సింఘ్వీకి హైదరాబాదులోని హోటల్ తాజ్ కృష్ణ లో ఘనంగా అభినందన సభ జరిగింది.ఆల్ ఇండియా వైశ్య ఫెడరేషన్ చైర్మన్ డాక్టర్ గిరీష్ కుమార్ సంఘి ఆధ్వర్యంలో జరిగిన సత్కార కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం నలువైపుల నుంచి ఆల్ ఇండియా వైశ్య ఫెడరేషన్ ప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి కైలాస్ రామచందర్ గుప్త హాజరై ఘనంగా సత్కరించారు. అదేవిధంగా మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుద్ధ భాగ్యరాజ్,డాక్టర్ అప్సర్, దొంతి యాదగిరి,తాటి విశ్వనాథ్,బలరాం రెడ్డి లతో పాటు పలువురు హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ అభిషేక్ మను సింఘ్వీకి బొకే ఇచ్చి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

దుర్గా మాత అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ నాయి కోటి పవన్ కుమార్..

ప్రజావినికిడి,(కోతపేట): శుక్రవారం రోజు కొత్తపేట డివిజన్ మహంకాళి ఆలయం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక దుర్గా మాత పూజ కార్యక్రమాలలో పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ అనంతరం ఆ అమ్మవారి ఆశీర్వచనాలు తీసుకోవడం జరిగింది.

జిహెచ్ఎంసి సిబ్బందికి చీరల ను పంపిణీ చేసిన మాజీ కార్పొరేటర్ మామిడి లక్ష్మి భాయి ...

ఫిల్మ్ నగర్, అక్టోబర్ 11 (ప్రజా వినికిడి): జూబ్లీహిల్స్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి మామిడి లక్ష్మి భాయి శుక్రవారం జిహెచ్ఎంసి సిబ్బందికి దసరా బహుమతులు అందజేశారు. జూబ్లీహిల్స్ డివిజన్ లోని తన నివాసంలో ఈ మేరకు జిహెచ్ఎంసి మహిళా సిబ్బందికి చీరలను అందజేసి సత్కరించారు. అనంతరం లక్ష్మీబాయి మాట్లాడుతూ జిహెచ్ఎంసి మహిళ సిబ్బంది చేస్తున్న సేవలను కొనియాడారు. నగరం నిత్యం పచ్చదనం పరిశుభ్రతతో ఉండడానికి మహిళా సిబ్బంది ఎంతగానో కృషి చేస్తూ సేవలందిస్తున్నారని అన్నారు.

విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి నలమాల ఉత్తమ్ కుమార్ రెడ్డి .

,అక్టోబర్ 11ప్రజావినికిడి:
రాష్ట్ర మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లా ప్రజలందరికీ విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దుర్గామాత ఆశీస్సులు జిల్లా ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలకు ఎల్లవేళ ఉండాలని ప్రజలందరూ సుఖశాంతులతో ,పాడిపంటలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

పండగల్లో దసరాకు విశిష్ట స్థానం !

,అక్టోబర్ 11ప్రజావినికిడి:
దసరా హిందువుల ముఖ్యమైన పండుగ. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు పదవరోజు విజయ దశమి కలసి దసరా అంటారు. ఇది ముఖ్యముగా శక్తి ఆరాధనకు ప్రాధాన్యత ఇచ్చే పండుగ. ఈ పండుగను నవరాత్రి, శరన్నవరాత్రి అని అంటారు. శరదృతువు ఆరంభంలో వచ్చే పండుగ కనుక ఈ పేరు వచ్చింది. కొందరు ఈ పండుగకు మొదటి మూడు రోజులు పార్వతిదేవికి, తరువాతి మూడు రోజుల లక్ష్మీ దేవికి, తరువాత మూడురోజులు సరస్వతి దేవికి పూజలు నిర్వహిస్తారు. ముఖ్యముగా శాక్తేయులు దీనిని ఆచరిస్తారు. విజయదశమి రోజున చరిత్ర ప్రకారం రాముడు రావణుని పై గెలిచిన సందర్భమే కాక పాండవులు వనవాసం వెళ్తూ జమ్మి చెట్టుపై తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజు. ఈ సందర్భమున రావణ వధ, జమ్మి ఆకుల పూజా చేయటం రివాజు. జగన్మాత అయిన దుర్గాదేవి, మహిషాసురుడనే రాక్షసునితో 9 రాత్రులు యుద్ధము చేసి అతనిని వధించి జయాన్ని పొందిన సందర్భమున 10వ రోజు ప్రజలంతా సంతోషంతో పండగ జరుపుకున్నారు. అదే విజయదశమి. హిందువులు జరుపుకునే పండగలలో దసరా పండగకు విశిష్ట స్థానం ఉంది. ఆశ్వయుజ మాసం శుక్లపక్షంలో మొదటి తొమ్మిది రోజులను దసరా నవరాత్రులు, దేవీ నవరాత్రులు లేక శరన్నవరాత్రులు అని అంటారు. ఈ దసరా ఉత్సవాన్ని నవరాత్రులుగా తొమ్మిది రోజులు పాటు జరుపుకుని.. 10వ రోజున దసరా లేదా విజయదశమిగా జరుపుకుంటారు. ఈ తొమ్మిది రోజులు శక్తిస్వరూపిణి అయిన దుర్గాదేవి అవతారాలను అంటే నవదుర్గలను అత్యంత భక్తీ శ్రద్దలతో పూజిస్తారు. ఈ దేవీ నవరాత్రులలో చివరి మూడు రోజులు, దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమిగా జరుపుకుంటూ విద్యార్థులు పుస్తకాలూ, పెన్నులను పూజిస్తే, శ్రామికులు తమ పనిముట్లను పూజిస్తారు. ఇక క్షత్రియులు ఆయుధ పూజ చేసి.. అమ్మవారి కృపకు పాత్రులవుతారు. దుర్గాదేవి మహిషాసురమర్దనిగా అవతరించి రాక్షసుని మీదకు దండెత్తి విజయం సాధించింది. అంతేకాదు రాముడు రావణ సంహారం చేసింది దసరనే.. కనుక పూర్వం రాజులు తమ దండయాత్రకు దసరా పండగానే శుభ ముహూర్తంగా ఎంచుకునే వారని తెలుస్తోంది. దేవీ పూజ ప్రాధాన్యత ఈశాన్య భారతదేశంలో హెచ్చుగా ఉంటుంది. దైత్యవంశానికి ఆశాదీపంలా జన్మించిన 'మహిషాసురుడు' తన ఆంతరంగిక మిత్రులతో, సచివులతో సమాలోచన చేసి, మరణంలేని జీవనం కోసం మేరుపర్వతశిఖరం చేరి బ్రహ్మదేవుని గూర్చి ఘోరతపస్సు ప్రారంభించాడు. కాలం కదలికలో అనేక వేల సంవత్సరాలు కదిలి వెళ్లిపోయాయి. మహిషాసురుని అచంచల తపస్సుకు సంతసించిన బ్రహ్మదేవుడు ప్రత్యక్షమై, 'మహిషాసురా.., ఇంక తపస్సు చాలించి ఏ వరం కావాలో కోరుకో' అన్నాడు.'పితామహా.,నేను అమరుణ్ణి కావాలి. నాకు మరణం లేని జీవితాన్ని ప్రసాదించు' అని కోరాడు మహిషాసురుడు. అప్పుడు బ్రహ్మదేవుడు 'మహిషాసురా..పుట్టిన ప్రాణి గిట్టక తప్పదు.., గిట్టిన ప్రాణి మరల పుట్టక తప్పదు. జననమరణాలు సకలప్రాణికోటికి సహజ ధర్మాలు. మహాసముద్రాలకూ, మహాపర్వతాలకూ కూడా ఏదో ఒక సమయంలో వినాశం తప్పదు. ప్రకృతివిరుద్ధమైన నీ కోరిక తీర్చుట అసంభవం. కనుక,నీ మరణానికి మృత్యువుకు ఒక మార్గం విడిచిపెట్టి, మరే వరమైనా కోరుకో' అన్నాడు. అప్పుడు మహిషా సురుడు 'విధాతా..అల్పమైన కోరికలకు ఈ మహిషాసురుడు ఆశపడడు. సరే.. ఆడది నా దృష్టిలో అబల..ఆమెవల్ల నాకే ప్రమాదమూ రాదు. కనుక.,పురుషుడి చేతిలో నాకు మరణం రాకుండా వరం అనుగ్రహించు' అని కోరాడు. బ్రహ్మదేవుడు ఆ వరాన్ని మహిషాసురునికి అనుగ్రహించి అంతర్ధాన మయ్యాడు. బ్రహ్మదేవుని వరాల వలన వరగర్వితుడైన మహిషాసురుడు దేవతలతో ఘోరమైన యుద్ధము చేసి వారిని ఓడించి ఇంద్రపదవి చేపట్టాడు.

దేవేంద్రుడు త్రిమూర్తులతో మొర పెట్టుకొనగా మహిషునిపై వారిలో రగిలిన క్రోధాగ్ని ప్రకాశవంతమైన తేజముగా మారింది. త్రిమూర్తుల తేజము కేంద్రీకృతమై ఒక స్త్రీరూపమై జన్మించింది. శివుని తేజము ముఖముగా, విష్ణు తేజము బాహువులుగా, బ్రహ్మ తేజము పాదములుగా కలిగి మంగళమూర్తిగా అవతరించిన ఆమె 18 బాహువులను కలిగి ఉంది. ఆమెకు శివుడు శూలమును, విష్ణువు చక్రమును, ఇంద్రుడు వజ్రాయుధమును, వరుణ దేవుడు పాశము, బ్రహ్మదేవుడు అక్షమాల, కమండలము హిమవంతుడు సింహమును వాహనంగాను ఇచ్చారు. ఇలా సర్వదేవతల ఆయుధములు సమకూర్చుకొని మహిషాసురుని సైన్యంతో తలపడి భీకరమైన పోరు సల్పింది. మహిషా సురుని తరఫున పోరు సల్పుతున్న ఉదగ్రుడు, మహాహనుడు, అసిలోముడు, బాష్కలుడు, బిడాలుడు మొదలైన వారిని సంహరించిన తరువాత మహిషాసురునితో అమ్మ తలపడినది. ఈ యుద్ధములో ఆదేవి వాహనమైన సింహమూ శత్రువులను చీల్చి చెండాడింది. దేవితో తలపడిన అసురుడు మహిషి రూపము, సింహరూపము, మానవరూపముతో భీకరముగా పోరి చివరకు తిరిగి మహిషిరూపములో దేవిచేతిలో హతుడైనాడు.ఈ విధంగా అప్పటి నుండి మహిషుని సంహరించిన దినము కాబట్టి మహిషాసుర మర్ధనిని కొలిచే దసరా పర్వదినంగా ప్రజలచే కొనియాడబడింది. ఉత్తరభారతంలో దసరాను రావణ దహనంగా నిర్వహిస్తారు. దక్షిణాన శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపుగా నిర్వహిస్తారు. ఇలా ఒక్కోచోట ఒక్కో విధంగా అమ్మవారిని పూజించడం ఆనవాయితీగా వస్తోంది.

9వ నిజాం పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..

స్థానిక సమస్యలపై వినతి పత్రం ఇవ్వాలనుకున్న బీజేపీ కార్యకర్తలను అరెస్టు చేస్తారా?

ఎస్సీ వర్గీకరణ అడిగిన ఎమ్మార్పీఎస్ నాయకులను అరెస్టు చేస్తారా?

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి.

బీజేపీ నాయకులను పోలీస్ స్టేషన్ నుండి విడిపించిన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబయ్య..

ప్రజావినికిడి,(షాద్ నగర్):
ఎస్సీ వర్గీకరణను సుప్రీం కోర్టు ఆమోదించినా తెలంగాణా లో ఇంకా అమలు చేయమని ఎమ్మార్పీఎస్ నాయకులు అడిగితే అదేవిదంగా కొందుర్గు మండలం ఎంకిర్యాల గ్రామానికి సబంధించిన బ్రిడ్జి గత కొన్ని రోజులుగా వర్షాలకు కొట్టుకుపోయి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న తరుణంలో బ్రిడ్జి అడిగితే బీజేపీ నాయకులు పసుపుల ప్రశాంత్,చందు మరియు తదితర కార్యకర్తలను ముందస్తు అరెస్టు చేసారు.బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ,అందే బాబయ్య అరెస్టు అయిన బీజేపీ నాయకులను పరామర్శించి,పోలీస్ స్టేషన్ నుండి విడిపించారు.వారితో పాటు యువమోర్చ నాయకులు వంశీ కృష్ణ,ఎంకనోళ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్బంగా ఎంనెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,

స్థానిక సమస్యలపై ముఖ్యమంత్రి కి వినతి పత్రం ఇవ్వాలనుకున్న బీజేపీ నాయకులను ముందస్తు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. గతంలో కెసిఆర్ ప్రభుత్వం 8వ నిజాం పాలన కొనసాగించారు,ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం 9వ నిజాం పాలన కొనసాగిస్తున్నారని ఘాటుగా వాక్యాణించారు.

ప్రజా పాలన అంటూ ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, గత కొన్ని రోజులుగా వర్షాలకు ఎంకిర్యాల బ్రిడ్జి కొట్టుకుపోయి ప్రజలు ఎంతో అవస్థలు పడుతున్నారు,మరి స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోరా? అని ప్రశ్నించారు.

అదేవిదంగా ఎస్సి ఎస్టి వర్గీకరణ ను సుప్రీంకోర్టు ఆమోదించినా తెలంగాణా లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.

స్థానిక సమస్యలను ప్రభుత్వం పరిష్కరించక పోతే బీజేపీ మున్ముందు ప్రభుత్వం పోరాటం కొనసాగిస్తుందని అన్నారు.

రవీంద్ర భారతి లో ఘనంగా బతుకమ్మ సంబరాలు ...

సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మల ఏర్పాటు...

సినీ, టివి నటి మహతి ని ఘనంగా సత్కరించిన ఉప్పు సత్యనారాయణ.. సత్య తీగల... పాల్గొన్న మీనగ గోపి, పరమేశ్వరి...

రవీంద్ర భారతి, ప్రజావినికిడి:
రవీంద్ర భారతి లో బతుకమ్మ ముగింపు సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సంబరాలలో హైదరాబాద్ నుంచి పెద్ద ఎత్తున మహిళలు హాజరై పాల్గొన్నారు. ఈ సంబరాలకు సినీ, టివి నటి మహతి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా మహతిని టీవీ, సినీ యాక్టర్ రవితేజ, సిటీ కాజ్ కోర్టు సీనియర్ సూపరింటెండెంట్ అంజని కుమారి లను, ప్రముఖ సంఘ సేవకులుఉప్పు సత్యనారాయణ, టీఎస్ ఎన్జీవోస్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ తీగల సత్య, సావిత్రి భాయి పూలే ఫౌండేషన్ అధ్యక్షులు మీనగ గోపి, సి.ఈ.ఓ. పరమేశ్వరి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలోవివిధ సంస్థలు, సంఘాల కు చెందిన మహిళలు, యువతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాజ్యసభ సభ్యులు అభిషేక్ సింఘ్వీ నీ ఘనంగా సత్కరించిన సీనియర్ కాంగ్రెస్ నేత, అడ్వకేట్ కెఎస్ ఆనంద్ రావు...

పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్,గిరీష్ కుమార్ సంఘీ,ఎమ్మెల్యే రంగారెడ్డి..

Dr ABHIS MANU GHVI
PARLIAMEN
SING

ప్రజావినికిడి, (హైదరాబాద్): అక్టోబర్ 11:ఇటీవల రాజ్యసభ సభ్యులుగా నియమితులైన కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు అభిషేక్ సింఘ్వీ కి హైదరాబాదులోని బంజారా హిల్స్ లోని తాజ్ కృష్ణలో ఘనంగా సత్కార కార్యక్రమం జరిగింది. ఆల్ ఇండియా వైశ్య ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు గిరీష్ కుమార్ సంఘీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, హైకోర్టు న్యాయవాది కె.ఎస్ ఆనంద్ రావు తదితరులు అభిషేక్ సింఘ్వీ నీ ఘనంగా సత్కరించారు.

FELICITATIO
ISHEK MA GHVI
MEMBER OF PA

వైద్యారోగ్యశాఖలో 371పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

GOVERNMENT OF TELANGANA

ప్రజావినికిడి, (హైదరాబాద్): అక్టోబర్ 11:
వైద్య ఆరోగ్యశాఖలో కొలువుల జాతర కొనసాగుతోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటికే 7300 పోస్టులను భర్తీ చేయగా, మరో 6500 పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది. తాజాగా మరో 272 నర్సింగ్ ఆఫీసర్(స్టాఫ్ నర్స్) పోస్టులు, 99 ఫార్మసిస్ట్(గ్రేడ్ 2) పోస్టుల భర్తీకి మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు(ఎంహెచ్ఎస్ఆర్‌బి)నోటిఫికేషన్ విడుదల చేసింది. గత నెల 18వ తేదీన విడుదల చేసిన 2,050 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులకు అదనంగా 272 పోస్టులు కలుపనున్నట్లు ఎంహెచ్ఎస్ఆర్‌బి నోటిఫికేషన్‌లో పేర్కొంది. దీంతో మొత్తం నర్సింగ్ ఖాళీల సంఖ్య 2,322కు పెరిగింది. ఈ పోస్టులకు ఇప్పటికే దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కాగా, ఈ నెల 14వ తేదీ సాయంత్రం 5 గంటలకు దరఖాస్తు గడువు ముగియనున్నది. నవంబర్ 17వ తేదీన ఆన్‌లైన్ పరీక్ష(కంప్యూటర్ బేస్డ్ టెస్ట్) నిర్వహించనున్నారు.

732 ఫార్మసిస్ట్ పోస్టులు

633 ఫార్మసిస్ట్(గ్రేడ్ 2) పోస్టులకు గత నెల 24వ తేదీన మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇదే నోటిఫికేషన్‌కు అదనంగా మరో 99 పోస్టులను జత చేస్తున్నామని, మొత్తం పోస్టుల సంఖ్య 732కు పెరిగిందని తెలుపుతూ శుక్రవారం బోర్డు ప్రకటించింది. ఈ పోస్టులకు ఇప్పటికే దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కాగా, అక్టోబర్ 21వ తేదీ సాయంత్రం 5 గంటలకు దరఖాస్తు గడువు ముగియనున్నది. నవంబర్ 30వ తేదీన ఆన్‌లైన్‌లో పరీక్ష నిర్వహించనున్నారు. జోన్లు, కేటగిరీల వారీగా ఖాళీల సంఖ్యను మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు వెబ్‌సైట్ **https://mhsrb.telangana.gov.in**లో అందుబాటులో ఉంచారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

నాసిక్‌లో ఇద్దరు 'హైదరాబాద్' అగ్నివీరుల మృతి

ఫైరింగ్ సాధన చేస్తుండగా పేలుడు

నాసిక్‌లో ప్రాణాలు కోల్పోయిన అగ్నివీరులు గోహిల్ విశ్వరాజ్ సింగ్, సైఫత్

(హైదరాబాద్)/నాసిక్:ప్రజావినికిడి:
మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో చోటుచేసుకున్న పేలుడు ఘటనలో హైదరాబాద్ ఆర్టిలరీ కేంద్రానికి చెందిన ఇద్దరు అగ్నివీరులు ప్రాణాలు కోల్పోయారు. ఫైరింగ్ సాధన చేస్తుండగా ఇండియన్ ఫీల్డ్ గన్‌లోని షెల్ పేలడంతో వారు మృతి చెందారని పోలీసులు శుక్రవారం తెలిపారు. నాసిక్ రోడ్డు ప్రాంతంలోని ఆర్టిలరీ కేంద్రంలో గురువారం మధ్యాహ్నం ఇండియన్ ఫీల్డ్ గన్‌తో కొంతమంది అగ్నివీరుల బృందం ఫైరింగ్ సాధన చేసింది. ఆ సమయంలో ఒక షెల్ పేలిపోయింది. దీంతో హైదరాబాద్ ఆర్టిలరీ కేంద్రానికి చెందిన అగ్నివీరులు గోహిల్ శ్వరాజ్‌సింగ్ (20), సైఫత్(21) గాయపడ్డారు. వెంటనే వారిని ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారని అధికారులు తెలిపారు.

13 నుంచి బీజేపీ సభ్యత్వ నమోదు స్పెషల్ డ్రైవ్

టార్గెట్ 50 లక్షలు..ఇప్పటి వరకు అయ్యింది 20 లక్షల సభ్యత్వాలే

సభ్యత్వ నమోదుపై సమీక్షించినకేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

ప్రజావినికిడి,(హైదరాబాద్):
సభ్యత్వ నమోదుపై బీజేపీ ప్రత్యేక దృష్టి సారించింది.

వాస్తవానికి ఈ నెల 15వ తేదీతో రాష్ట్రస్థాయిలో సభ్యత్వ నమోదు ముగించాల్సి ఉంది. సభ్యత్వ నమోదు టార్గెట్ 50 లక్షలు కాగా, శుక్రవారం నాటికి రాష్ట్రంలో 20 లక్షల మంది (5 లక్షల దాకా మిస్డ్‌కాల్‌తో నమోదు, అసంపూర్తి వివరాలు) పార్టీ సభ్యులుగా చేరినట్టుగా బీజేపీ వర్గాలు తెలిపాయి. ఈ సభ్యుల్లో 15 లక్షల మంది పూర్తి వివరాలు నమోదు చేయగా, మిగతా వారికి సంబంధించి పూర్తి సమాచారాన్ని క్రోడీకరించాల్సి ఉన్నట్టుగా తేలింది. దీంతో దసరా పండుగ తర్వాతి మూడురోజులు 'స్పెషల్ డ్రైవ్'పేరుతో సభ్యత్వ నమోదు ఉధృతంగా చేపట్టాలని బీజేపీ ముఖ్యనేతలు నిర్ణయించారు. ఈ డ్రైవ్‌లో భాగంగా రాష్ట్రంలోని 36 వేల పోలింగ్ బూత్‌లలో ఒక్కోదాంట్లో కనీసం వంద మంది సభ్యులను చేర్పించడం ద్వారా మరో పది లక్షలకు చేరే అవకాశాలున్నాయని అంచనా వేస్తున్నారు. ఈ నెల 15 తర్వాత వంద మంది సభ్యులను చేర్పించిన వారితో క్రియాశీల సభ్యత్వాలు నమోదు చేస్తారు. క్రియాశీల సభ్యులుగా ఉన్నవారే పార్టీ బూత్, మండల, జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకునే అవకాశం ఉంటుంది.నవంబర్ 15 నాటికి 'యాక్టివ్ మెంబర్‌ప్'పూర్తయ్యాక, ఆ తర్వాత బూత్ కమిటీల ఎన్నిక, ఆపై మండల అధ్యక్షులు, మళ్లీ వారు జిల్లా అధ్యక్షులను, ఆ తర్వాత వారంతా రాష్ట్ర అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో 17 ఎంపీ సీట్లలో పోటీ చేసిన బీజేపీ అభ్యర్థులకు 77 లక్షల మంది ఓటు వేయగా, ఈ ఓట్లలో 75 శాతం అంటే 50 లక్షల దాకానైనా సభ్యులుగా చేర్పించేలా ప్రయత్నించాలని బీజేపీ హైకమాండ్ టార్గెట్ పెట్టింది. సభ్యత్వ నమోదు జరుగుతున్న తీరుపై శుక్రవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, తెలంగాణ సభ్యత్వ ఇన్‌చార్జ్ అభయ్ పాటిల్, రాష్ట్రపార్టీ సభ్యత్వ కార్యక్రమ కన్వీనర్ ఎన్.రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ఎల్బీనగర్
నియోజకవర్గ ప్రజలకు
విజయదశమి శుభాకాంక్షలు
మీ నందికొండ గీతారెడ్డి..
బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి

కొందుర్గులో సీఎం రేవంత్ వ్యాఖ్యలపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపాటు..

ప్రజావినికిడి,(హైదరాబాద్):
సీఎం రేవంత్ తనపై చేసిన వ్యాఖ్యలకు బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కౌంటర్ ఇచ్చారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో ఓ పోస్ట్ పెట్టారు. "సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ కొందుర్గులో మాట్లాడిన మాటలు చాలా విడ్డూరంగా ఉన్నాయి. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్.. ఎస్సీ,ఎస్టీలను గొర్రెలకు బర్రెలకు పరిమితం చేశారని రేవంత్ నింద వేయడంపై అన్ని వివరాలతో శనివారం మీడియా ముందుకు వస్తా. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల నుండి ముగ్గురు సాఫ్ట్ బాల్ క్రీడాకారులు తైవాన్ ఇంటర్నేషనల్ టోర్నీకి సెలక్ట్ అయ్యారు. వాళ్ల ఛార్జీలకు ఐదు లక్షల రూపాయలు కూడా ఇవ్వట్లేదట. మరి ఆ పిల్లలు ఇక గొర్రెలు బర్రెలు కాయకపోతే ఏం చేస్తరు? కేసీఆర్ పాలనలో ప్రతిభావంతులైన బిడ్డలకు క్షణాల్లో లక్షల రూపాయల సాయం అందేది. దానికి నేనే ప్రత్యక్ష సాక్షిని" అని ప్రవీణ్ పేర్కొన్నారు.

రేవంత్ ఏమన్నారంటే..

బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా 5 వేలకుపైగా పాఠశాలలను మాజీ సీఎం,బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మూసేయించారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. దసరా నాలుగు కోట్ల ప్రజలకు సుఖ శాంతులు ఇవ్వాలని కోరుకుంటున్న. ప్రభుత్వం ఏర్పడిన రోజునే వాగ్దానం చేశాం. రాష్ట్రాన్ని విద్యా,వైద్య రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి చేస్తామని చెప్పాం. బీఆర్ఎస్ సర్కార్ ఐదు వేల పాఠశాలలను మూసివేసి..అణగారిన వర్గాలకు విద్యకు దూరం చేసింది. అందుకే ప్రతి పేదవాడికి నాణ్యమైన విద్యను అందించాలని అనుకున్నాం. అందుకే విద్యా శాఖలో సంపూర్ణంగా మార్పులు చేశాం. కోరుకున్న విధంగా బదిలీలు జరిపాం. ఏ చిన్న పొరపాటు లేకుండా 21 వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతి ఇచ్చాం. అధికారులతోనే ఇది సాధ్యపడింది. ఏడు లక్షల కోట్ల అప్పు చేసిన కేసీఆర్ ఏనాడూ విద్యాభివృద్ధికి కృషి చేయలేదు. పేదలు చదవకూడదన్నది వారి ఉద్దేశం.పీవీ నరసింహారావు 1971 లో గురుకుల విద్యా వ్యవస్థను తెచ్చారు. అందులో చదివిన ఎంతోమంది నిరుపేదలు పెద్ద పెద్ద స్థానాల్లో ఉన్నారు. బీఆర్ఎస్ హయాంలో ప్రవేశ పెట్టిన గురుకులాల్లో మౌలిక సదుపాయాలు ఉన్నాయా. కనీస వసతులు కల్పించలేదు. ఈ విషయాలు నగ్న సత్యాలు. వీటిని బీఆర్ఎస్ నేతలు తప్పుబడుతున్నారు. బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అంటే నాకు గౌరవం..మీరు ఎక్కడ ఉంటారో మీ ఇష్టం. కానీ మీరు కూడా పేదలకు విద్య అవసరం లేదని అనుకుంటున్నారా. బీసీ,ఎస్సీ,ఎస్టీలు.. కుల వృత్తులకే పరిమితం కావాలా. పిల్లలకు చదువు చెప్పడం,పేదలకు వైద్యం అందించడం మా విధానం. మీ విధానం,మీరు సీఎం కావడం,కొడుకు, అల్లుడిని మంత్రిని చేయడం,మరొకరిని ఎంపీని చేయడం. వాళ్లందరినీ ఓడించినా బుద్ధి మారలేదు. పేదలందరికీ నాణ్యమైన విద్యనందించేందుకే రెసిడెన్షియల్ పాఠశాలలు పెడుతున్నాం. బీఆర్ఎస్ నేతలకు వారి పార్టీ కార్యాలయాలకు భూమి ఉంటుంది కానీ, బడులు కట్టడానికి భూమి,నిధులు ఉండవు. బీసీ,ఎస్సీ, ఎస్టీ,మైనారిటీలకు వేర్వేరు పాఠశాలలుంటే వారిలో కల్మషాలు పెరగవచ్చు. కనుక అందరినీ ఒకే దగ్గర చదివిస్తే సోదర భావం పెరుగుతుందని ఇలాంటి సమీకృత పాఠశాలలను కట్టాలనే ఆలోచన వచ్చింది" అని రేవంత్ పేర్కొన్నారు.

ఎల్బినగర్ నాగోల్ డివిజన్ పజలకు
విజయదశమి శుభాకాంక్షలు
మీ పద్మ రెడ్డి
భారతియ జనత పార్టి
రంగారెడ్డి జిల్లా అర్బన్ నాయకురాలు

లాక్మే ఫ్యాషన్ వీక్‌లో మను భాకర్ దుమారం

ఒలింపిక్ ఛాంపియన్ మను భాకర్ ప్రతిభతో పాటు అందచందాలు యువతరానికి గిలిగింతలు పెడతాయి. మను గతంలో ర్యాంప్ వాక్ లతో టాప్ మోడల్స్ ని తలదన్నేలా కనిపించింది. ఇటీవల లాక్మే ఫ్యాషన్ వీక్‌లోను మను ర్యాంప్ వాక్ చేసిన వీడియో వైరల్‌గా మారుతోంది. ఈ కార్యక్రమంలో షూటర్ మను భాకర్ ఒక దుస్తుల కంపెనీకి ప్రాతినిధ్యం వహించారు. మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ - మిక్స్‌డ్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ టీమ్ ఈవెంట్‌లలో రెండు కాంస్య పతకాలతో ఒలింపిక్స్ ఒకే ఎడిషన్‌లో రెండు పతకాలను గెలుచుకున్న మొదటి భారతీయ అథ్లెట్‌గా 2024 పారిస్ ఒలింపిక్స్‌లో మను చరిత్ర సృష్టించారు. ప్రస్తుతం న్యూఢిల్లీలో జరుగుతున్న లాక్మే ఫ్యాషన్ వీక్‌లో మను భాకర్ ర్యాంప్ వాక్‌తో అదరగొట్టింది. లేడీ శ్రీ రామ్ కళాశాలలో ఇటీవల భారత క్రీడాకారిణి, షూటర్ మను భాకర్‌ను క్రీడలలో సాధించిన విజయాలకు గాను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం మను ప్రయాణం, అంకితభావాన్ని సెలబ్రేట్ చేసే ప్రయత్నం. తన స్ఫూర్తిదాయకమైన కథను వినేందుకు విద్యార్థులు, అధ్యాపకులు, క్రీడాభిమానులు తరలివచ్చారు. మను భాకర్ తన కెరీర్ జర్నీలో ఎదుర్కొన్న సవాళ్లు, క్రీడారంగంలో విజయం సాధించడానికి అవసరమైన కృషి గురించి మాట్లాడారు. ఉన్నత విద్యా ప్రమాణాల కారణంగా లేడీ శ్రీ రామ్ కాలేజీలో చేరాలనే ఆలోచన తనకు ఎలాంటి డౌట్లు పెట్టిందో కూడా మను భాకర్ ఈ వేదికపై వెల్లడించారు. ఆమె కోచ్, జస్పాల్ సర్ తనను అక్కడ చదువుకోమని ప్రోత్సహించారు. మొదట్లో సందేహించినా కానీ కళాశాల గురించి మరింత తెలుసుకున్న తర్వాత అక్కడ చేరాలని నిర్ణయించుకుంది. కర్ణి సింగ్ షూటింగ్ రేంజ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆమె మీనాక్షి మామ్(స్కూల్ టీచర్)ను కలిశారు. చదువులు, క్రీడలు బ్యాలెన్సింగ్‌గా సాగాలని తాను ఆందోళన చెందుతున్నప్పటికీ కళాశాలలో చదవాలనే కోరికను మను భాకర్ వ్యక్తం చేసింది. దీనికి మ్యాడమ్ థ్రిల్ అయ్యారు.స్పోర్ట్స్ - స్టడీస్ రెండిటినీ బ్యాలెన్స్ చేయడం మను భాకర్‌కి చాలా కష్టం. శిక్షణా సెషన్ల మధ్య తరగతులకు హాజరు కావడానికి ఆమె తన వంతు ప్రయత్నం చేసింది. ఒకసారి శిక్షణ తర్వాత ఆలస్యంగా వచ్చినందున ఒక ఉపాధ్యాయుడు తనను తరగతి గదిలోకి అనుమతించలేదు. ఇది నాకు ప్రతి క్షణం ది బెస్ట్ అందించడం అనే ప్రాముఖ్యతను నేర్పిందని అథ్లెట్ మను భాకర్ వెల్లడించారు.

నిఖిల్ 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' టీజర్ విడుదల

TEASER
IN CINEMAS
NOV 8TH
అప్పుడో ఇప్పుడో ఎప్పుడో

యువ నటుడు నిఖిల్ సిద్దార్థ్, దర్శకుడు సుధీర్ వర్మ కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో'. ఈ చిత్రాన్ని నవంబర్ 8న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రం యూనిట్ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా తాజాగా టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు.టీజర్‌లో హీరో నిఖిల్ రేసర్‌గా కనిపించాడు. ఒక మంచి ప్రేమకథతో పాటు థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ కూడా ఉండబోతున్నట్లు టీజర్ చూస్తే అర్థమవుతుంది. ఇక కన్నడ డబ్బింగ్ చిత్రం 'సప్త సాగరాలు దాటి' సినిమాతో తెలుగువారిని కూడా ఆకట్టుకున్న రుక్మిణి వసంత్ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది. మరో కథానాయికగా దివ్యాంశ కౌశిక్ నటిస్తుండగా... కమెడియన్ వైవా హర్ష కీలక పాత్రలో నటించాడు. టాలీవుడ్ బడా బ్యానర్ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ప్రొడక్షన్స్‌పై బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్నారు. కార్తీక్ బాణీలు అందిస్తున్నాడు.

పట్టాలకు ఎక్కని వేణు మూవీ

దిల్‌రాజ్ దయతలిస్తేనే ముందుకు

నటుడిగా, కామెడీయన్‌గా మంచి గుర్తింపు పొందిన ఆర్టిస్ట్ వేణు యేల్దండి. జబర్దస్త్ షోతో స్టార్ కామెడీయన్‌గా ఎదిగిన వేణు.. 'బలగం' సినిమా తీసి అందరిని ఆశ్చర్యపరిచాడు. తెలంగాణ మాండలికం, ఎమోషనల్ స్టోరీ నేరేటివ్‌తో తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలని కట్టిపడేసాడు. దీంతో ఆయన నెక్ట్స్ సినిమాపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. సినిమా రిలీజై రెండేళ్లవుతున్నా.. ఇంకో ప్రాజెక్ట్ షూట్ ప్రారంభించకపోవడంతో అసలేమైందని చర్చ జరుగుతోంది. కథను ఇప్పటికే ఇద్దరు స్టార్ హీరోలకు నేరేట్ చేసిన వాళ్ళమేన్నారు.. ప్రొడ్యూసర్ దిల్ రాజు ఏమన్నాడంటే.. వేణు యేల్దండి.. తన బలగం సినిమాతో తెలుగు సినీ ఇండస్ట్రీలో సంచలనమే సృష్టించాడు. ఈ సినిమాకి ప్రొడ్యూసర్‌గా వ్యవహరించిన దిల్ రాజే నెక్ట్స్ సినిమాకి కూడా కమిట్మెంట్ ఇచ్చాడు. దీంతో 'ఎల్లమ్మ' కథ ఆధారంగా వేణు ఒక స్క్రిప్ట్ కూడా రెడీ చేసుకున్నాడు. మొదట ఈ స్టోరిని నేచురల్ స్టార్ నాని కి నేరేట్ చేసినట్లు వార్తలొచ్చాయి. అయితే కథ నచ్చకో, డేట్స్ కాళీలేకో నాని ఈ సినిమాని యాక్సెప్ట్ చేయలేదని టాక్ వినపడింది. బేసిక్‌గా ప్రయోగాత్మక, ఉత్తమ కథాదీరిత సినిమాలు చేసే నాని ఇలా చేశాడేంటని అంతా అనుకున్నారు. దీంతో వేణు ఈ కథను హీరో నితిన్‌కి వినిపించారట. స్టోరీ నచ్చిన నితిన్ ఈ ప్రాజెక్ట్ ఓకే చేశాడని కూడా సినీ వర్గాల్లో టాక్. బేసిక్‌గా దిల్ రాజు ప్రొడక్షన్ అంటే నితిన్ నో చెప్పే ఛాన్సే లేదంటున్నారు. ఇదిలా ఉండగా గురువారం జరిగిన ఓ సినిమా మీటింగ్‌కి డైరెక్టర్ వేణుతో పాటు నిర్మాత దిల్ రాజు కూడా అటెండ్ అయ్యాడు. ఈ నేపథ్యంలో దిల్ రాజు మాట్లాడుతూ.. ' ఏం వేణు ఎల్లమ్మ కథ ఎప్పుడు మొదలు పెడుతున్నావు' అని ప్రశ్నించాడు. దీనికి వేణు స్పందిస్తూ.. మీరెప్పుడంటే అప్పుడే సార్ అన్నారు. ఈ నవంబర్‌లో షూట్ స్టార్ట్ చేద్దామా అన్నారు. దీనికి దిల్ రాజు నవ్వుతూ.. వద్దు ఫిబ్రవరిలో స్టార్ట్ చేద్దాము అంటూ సమాధానమిచ్చారు. దీంతో అనఫీషియల్‌గా ఈ ప్రాజెక్ట్‌కి హీరో సెలెక్ట్ అయినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రాబిన్‌హుడ్, తమ్ముడు సినిమాలతో బిజీగా ఉన్న నితిన్ ఈ ప్రాజెక్ట్ చేయనున్నట్లు టాక్.

ఆలియాకు టాలీవుడ్ నుంచి ఎందుకు ఇంత మద్దతు..!

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఆలియా భట్ నటించిన 'జిగ్రా' నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. హిందీలో రూపొందిన ఈ లేడీ ఓరియంటెడ్ యాక్షన్ మూవీని తెలుగు లోనూ డబ్ చేసి ఇదే రోజు విడుదల చేయడం జరిగింది. హిందీలో లేడీ ఓరియంటెడ్ సినిమాలు కామన్‌గా వస్తూనే ఉంటాయి. కానీ ఈసారి ఆలియా భట్ నటించిన సినిమాను ప్రత్యేకంగా తెలుగు లో డబ్ చేసి విడుదల చేయడం చర్చనీయాంశంగా మారింది. కేవలం తూతు మంత్రంగా డబ్ చేసి విడుదల చేయడం కాకుండా స్వయంగా ఆలియా భట్ తెలుగు రాష్ట్రాల్లో ప్రచారం కోసం హైదరాబాద్ రావడం జరిగింది. కనుక జిగ్రా సినిమా పై జనాల్లో ఆసక్తి మొదలు అయింది. సినిమాను ప్రమోట్ చేస్తే ముందస్తు బజ్ క్రియేట్ అవ్వడం చాలా కామన్ విషయం. అయితే ఆలియా భట్ నటించిన జిగ్రా సినిమాకు అంతకు మించి అన్నట్లుగా క్రేజ్, బజ్ దక్కింది. అందుకు కారణం సినిమా ప్రమోషనల్ ఈవెంట్స్ లో టాలీవుడ్ స్టార్స్ పాల్గొనడం. అంతే కాకుండా సోషల్ మీడియా ద్వారా ఆలియా భట్ నటించిన జిగ్రా సినిమాకు ఆల్ ది బెస్ట్ అంటూ పోస్ట్ లు పెట్టి, ట్రైలర్ ను షేర్ చేయడం, సినిమా గురించి మాట్లాడటం జరిగింది. అందుకే తెలుగు ప్రేక్షకుల్లో ఆలియా భట్ కి అంతంత మాత్రంగానే క్రేజ్ ఉన్నా జిగ్రా సినిమాకు మంచి బజ్ క్రియేట్ అయింది అనడంలో సందేహం లేదు. జిగ్రా సినిమా తెలుగు ప్రీ రిలీజ్ ఈవెంట్ లో మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ హాజరు అయ్యారు. ఆయనతో పాటు స్టార్ హీరోయిన్ సమంత సైతం ఆ ప్రీ రిలీజ్ ఈవెంట్ పాల్గొంది. త్రివిక్రమ్, సమంత వంటి టాలీవుడ్ టాప్ సెలబ్రెటీల హాజరుతో జిగ్రా సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కి మంచి స్పందన వచ్చింది. సినిమా గురించి ప్రముఖంగా మాట్లాడుకున్నారు. తాజాగా సూపర్ స్టార్ మహేష్ బాబు సైతం జిగ్రా సినిమా విడుదల సందర్భంగా ఆల్ ది బెస్ట్ చెబుతూ సోషల్ మీడియా ద్వారా పోస్ట్ చేయడం జరిగింది. దాంతో జిగ్రా సినిమా మరింత మందికి చేరువ అవ్వడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఆలియా భట్ తెలుగు లో ఆర్ఆర్ఆర్ సినిమాలో నటించింది. ఆ సినిమాలో కనిపించింది కొద్ది సమయం అయినా టాలీవుడ్ తో మంచి బంధం ఏర్పర్చుకుంది. టాలీవుడ్ ను ఇతర బాలీవుడ్ స్టార్స్ లైట్ తీసుకున్నా ఆలియా భట్ మాత్రం ఎప్పుడూ టాలీవుడ్ సెలబ్రిటీలతో ముఖ్యంగా స్టార్స్ తో టచ్ లో ఉంటూ స్నేహంగా ఉంటూ వస్తుంది. కనుక ఆమె సినిమా విడుదల సందర్భంగా టాలీవుడ్ స్టార్స్ పలువురు తమ వంతు మద్దతు తెలిపారు. ఎన్టీఆర్ స్వయంగా ఆమెతో కలిసి ఇంటర్వ్యూ చేసి జిగ్రా సినిమా ప్రమోషన్ లో తన వంతు భాగస్వామ్యం అందించిన విషయం తెల్సిందే. ఇంత మంది ప్రమోషన్ తో వచ్చిన జిగ్రా సినిమా ఎలా ఉంది.. ప్రేక్షకుల నుంచి ఎలాంటి స్పందన

వీరమల్లు మీద కన్నేసిన విశ్వంభర?

2025 సంక్రాంతి సినిమాల మీద గత కొన్ని రోజులుగా చర్చలు జరుగుతున్నాయి. క్రిస్మస్ కు విడుదల చేయాలని అనుకున్న 'గేమ్ ఛేంజర్' మూవీని పొంగల్ కు తీసుకొచ్చే అవకాశం ఉందని వస్తున్నాయి. దీనికి కారణం జనవరి 10వ తేదీన రావాల్సిన 'విశ్వంభర' చిత్రం రేసు నుంచి తప్పుకోవడమే అనే మాట వినిపిస్తోంది. డిజిటల్ రైట్స్ ఒప్పందాల కారణంగా చిరంజీవి సినిమా వాయిదా పడనుందని, వచ్చే సమ్మర్ లో రిలీజ్ చేయాలని ఓటీటీ సంస్థ కండిషన్ పెడుతోందని రూమర్స్ చక్కర్లు కొడుతున్నాయి. ఈ నేపథ్యంలో 'విశ్వంభర' కోసం మార్చి 28 స్లాట్ ను పరిశీలిస్తున్నారని టాక్ నడుస్తోంది.

మార్చి 28 అనేది చాలా మంచి డేట్. ఎందుకంటే 30న ఉగాది, 31వ తేదీ సోమవారం ఈద్ పండగలు ఉన్నాయి. అదనంగా ఒకరోజు హాలిడే కలిసొస్తుంది కాబట్టి, లాంగ్ వీకెండ్ ను క్యాష్ చేసుకోడానికి ఛాన్స్ ఉంటుంది. అందుకే సహజంగానే మార్చి 28 కోసం టాలీవుడ్ లో ఫుల్ డిమాండ్ ఏర్పడింది. ఇప్పుడు మెగాస్టార్ సైతం అదే డేట్ మీద కన్నేస్తున్నారని అంటున్నారు. కాకపోతే ఇప్పటికే మరో మూడు క్రేజీ మూవీస్ ఆ తేదీ మీద కర్చీఫ్ వేసుకొని కూర్చున్నాయి.

రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ ప్రస్తుతం ' 12' అనే వర్కింగ్ టైటిల్ తో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ యాక్షన్ థ్రిల్లర్ ను వచ్చే ఏడాది మార్చి 28న వరల్డ్ వైడ్ గా రిలీజ్ చేస్తామని ప్రకటించారు. దీని తర్వాత పవన్ కళ్యాణ్ నటిస్తున్న చిత్రాన్ని మార్చి 27న విడుదల చేసే అవకాశం ఉందంటూ వార్తలు వచ్చాయి. ఇంతలోనే 'హరి హర వీరమల్లు' పార్ట్-1ను మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు అఫిషియల్ అనౌన్స్ చేసారు.

సితార నిర్మాతలతో పవన్ కళ్యాణ్ కు మంచి సాన్నిహిత్యం ఉంది కాబట్టి, వీరి మధ్య క్లాష్ ఉండకపోవచ్చు. 'హరి హర వీరమల్లు' కోసం విజయ్ దేవరకొండ సినిమాని వాయిదా వేసుకునే అవకాశం లేకపోలేదు. కాకపోతే ఇప్పుడు యూవీ క్రియేషన్స్ బ్యానర్ లో రూపొందుతున్న 'విశ్వంభర' చిత్రాన్ని అదే రోజున విడుదల చెయ్యాలని భావిస్తున్నారని అంటున్నారు. ఇదే నిజమైతే చిరు - పవన్ ల సినిమా ఒకే తేదీకి వచ్చే ఛాన్స్ లేదు. సో మెగా బ్రదర్స్ లో ఎవరో ఒకరు వెనక్కి తగ్గాలి.

ఇక్కడ మరో సమస్య ఏంటంటే, బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ నటిస్తున్న 'సికిందర్' సినిమా మార్చి నెలాఖరునే విడుదల కానుంది. ఏఆర్ మురగదాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సెంటిమెంట్ గా వచ్చే ఈద్ కు తీసుకొస్తామని చిత్ర బృందం ఇప్పటికే ప్రకటించింది. కాబట్టి 'హరి హర వీరమల్లు' '%ఎ%ణ 12' 'విశ్వంభర' సినిమాల్లో ఏది వచ్చినా సరే.. పాన్ ఇండియా బాక్సాఫీస్ వద్ద 'సికిందర్' మూవీతో పోటీ పడాల్సి ఉంటుంది. అది ఓపెనింగ్స్ మీద ప్రభావం చూపిస్తుంది. మరి ఇవన్నీ అలోచించి 'మార్చి 28' స్లాట్‌ను ఫైనల్ గా ఎవరు లాక్ చేసుకుంటారో చూడాలి.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613